క్లుప్తంగా

మండల ప్రత్యేకాధికారిగా మధురిమ



శాయంపేట : మండల ప్రత్యేకాధికారిగా డీడబ్ల్యూఓ మధురిమ గురువారం బాధ్యతలను స్వీకరించారు. ఎంపీపీ, జెడ్పీటీసీ పదవీకాలం ఈనెల 3న ముగియడంతో పరిపాన సౌలభ్యం కోసం మండల ప్రత్యేకాధికారులను జిల్లా కలెక్టర్ నియమించారు. ఈ మేరకు మధురిమ బాధ్యతలు చేపట్టారు. ఎంపీడీఓ ఫణిచంద్ర, ఎంపీఓ రంజిత్‌కుమార్ ఆమెకు శుభాకాంక్షలు తెలిపారు.

ఒకరిపై కేసు నమోదు

వేలేరు : మండలంలోని ఓ గ్రామానికి చెందిన 29 ఏళ్ల వివాహితపై అదే గ్రామానికి చెందిన పింగిళి సంపత్‌రెడ్డి అనే వ్యక్తి అసభ్యకరంగా ప్రవర్తించాడని స్థానిక పోలీస్ స్టేషన్‌లో గురువారం బాధిత మహిళ ఫిర్యాదు చేసింది. ఈనెల 9న ఇంట్లో ఎవరులేని సమయంలో సంపత్‌రెడ్డి అనే వ్యక్తి ఇంట్లోకి వచ్చి తనతో అసభ్యకరంగా ప్రవర్తించాడని, అతడి నుంచి తప్పించుకుని పక్కనే ఉన్న పెద్దమ్మ ఇంటికి వెళ్లినట్లు ఫిర్యాదులో పేర్కొంది. తాను పెద్దమ్మ ఇంటికి వెళ్లినా అతను అక్కడికి కూడా వచ్చాడని, అతడిని తన పెద్దమ్మ, పెద్దనాన్న వెనక్కి పంపించారని ఫిర్యాదులో తెలిపింది. ఈవిషయం ఎవరికైనా చెబితే చంపుతానని బెదిరించాడని పేర్కొంది. అదే రోజు సాయంత్రం వ్యవసాయ బావి వద్ద నుంచి వచ్చిన తన భర్త, అత్తమామలకు జరిగిన విషయం చెప్పానని తెలిపింది. అతనితో ప్రాణభయం ఉందని ఫిర్యాదులో తెలిపింది. ఈ విషయంపై స్థానిక ఎస్సై హరితను వివరణ కోరగా కేసు నమోదు చేసి విచారణ చేపట్టినట్లు చెప్పారు.

చికిత్స పొందుతున్న వ్యక్తి మృతి



మృతిచెందిన అరవింద్‌మార్యా

ఎల్కతుర్తి : టిప్పర్ ఢీ కొని చికిత్స పొందుతున్న వ్యక్తి గురువారం మృతిచెందాడు. ఈ సంఘటన మండలంలోని వల్బాపూర్‌లో చోటుచేసుకుంది. ఎస్సై గోదారి రాజ్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. వల్బాపూర్ గ్రామ సమీపంలో గల డీబీఎల్ కంపెనీలో ఉత్తరప్రదేశ్ రాష్ట్రం, తాలుక మధుబక్ సుల్తాన్‌పూర్‌కు చెందిన అరవింద్‌కుమార్ మార్యా(37) హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం వల్బాపూర్ గ్రామ సమీపంలోని డీబీఎల్ కంపెనీలో మూడు నెలల నుంచి జేసీబీ ఆపరేటర్‌గా పనిచేస్తున్నాడు. కాగా ఈనెల 10వ తేదీన ఉదయం జేసీబీకి గ్రీస్ పూస్తున్న క్రమంలో పక్కనే ఉన్న టిప్పర్ డ్రైవర్ రివర్స్ తీస్తూ అతీ వేగంతో వచ్చి అరవింద్‌కుమార్ మార్యను ఢీ కొట్టాడు. ఈ క్రమంలో తీవ్ర గాయాలైన అతడిని చికిత్స నిమిత్తం హుజూరాబాద్ ఆస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ అరవింద్‌కుమార్ మార్య పరిస్థితి విషమించి మృతి చెందినట్లు తెలిపారు. మృతుని కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

పరామర్శ..



ఆత్మకూరు : మండలంలోని అక్కంపేటలో తెలంగాణ ఉద్యమకారుడు, బీఆర్‌ఎస్ నాయకుడు బొల్లబోయిన రవియాదవ్ తల్లి కేతమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందింది. విషయం తెలుసుకున్న మాజీ స్పీకర్ సిరికొండ మధుసూదనాచారి గురువారం బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. కేతమ్మ చిత్రపటానికి నివాళులర్పించారు. బీఆర్‌ఎస్ నాయకులు మల్లయ్య, దామెర మండల బీఆర్‌ఎస్ అధ్యక్షుడు రాము, రాజస్వామి, సంజీవరావు, కుమార్, శ్రీను, రేగుల కిశోర్, వీరేశం, సాంబయ్య, రమేశ్ పాల్గొన్నారు.

'పల్లా' జన్మదినం..



వేలేరు : జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్‌రెడ్డి జన్మదిన వేడుకలు మండల కేంద్రంలో బీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మరిజె నర్సింగరావు, మాజీ జెడ్పీటీసీ చాడ సరిత ఆధ్వర్యంలో గురువారం ఘనంగా జరిగాయి. కేక్ కట్‌చేసి స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు. అనంతరం పల్లా రాజేశ్వర్‌రెడ్డి స్వగృహంలో వివిధ గ్రామాల మహిళా సంఘం సభ్యులకు చీరెలు పంపిణీ చేశారు.

ఏపీ సీఎంను కలిసిన యాదగిరి

ఐనవోలు : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును మండలంలోని నందనం గ్రామానికి చెందిన అఖిల భారత దోబీ మహాసమాజ్ ఆలిండియా ఉపాధ్యక్షుడు ఉల్లెంగల యాదగిరి గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శాలువాతో సన్మానించారు.

కుటుంబ నియంత్రణ పాటించాలి



ఎల్కతుర్తి : ఏఎన్‌ఎంను సన్మానిస్తున్న డీఎంహెచ్‌ఓ సాంబశివరావు



ఆత్మకూరు : అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న డాక్టర్ స్పందన, సిబ్బంది

ఎల్కతుర్తి : కుటుంబ నియంత్రణ పాటించాలని డీఎంహెచ్‌ఓ డాక్టర్ సాంబశివరావు అన్నారు. ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా వంగర పీహెచ్‌సీ పరిధిలోని భీమదేవరపల్లి సబ్‌సెంటర్‌లో ఏఎన్‌ఎమ్‌గా విధులు నిర్వర్తిస్తున్న ఎమ్.స్వరూప ఉత్తమ సేవలు అందించినందుకు గురువారం సన్మానించారు. అదే విధంగా సర్టిఫికెట్, జ్ఞాపికను అందించారు. పెరుగుతున్న జనాభాను అరికట్టేందుకు శాశ్వత కుటుంబ నియంత్రణ పద్ధతులు, తాత్కాలిక గర్భనిరోధక పద్ధతులపై క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించినట్లు తెలిపారు. ఇద్దరు ముద్దు, ముగ్గురు వద్దు అని నినాదం చేశారు. పీహెచ్‌సీ వైద్యుడు రహమాన్, డాక్టర్ రుబీనా, వైద్య సిబ్బంది కెఎల్‌ఎన్ స్వామి, వాణి, శ్యామల, స్వరూప, రాణి, ఆశా కార్యకర్తలు స్వరూపను పాల్గొన్నారు.

ఆత్మకూరు : కుటుంబ నియంత్రణ పై అవగాహన అవసరమని పీహెచ్‌సీ వైద్యురాలు స్పందన అన్నారు. మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జనాభా దినోత్సవాన్ని పురస్కరించుకొని డాక్టర్ స్పందన ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ఇద్దరు ముద్దు, ముగ్గురు వద్దు అంటూ కుటుంబ నియంత్రపై నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నర్మద, రాణి తదితరులు పాల్గొన్నారు.

అమ్మ ఆదర్శ పనుల్లో వేగం పెంచాలి

- మండల ప్రత్యేకాధికారి మధురిమ



అమ్మ ఆదర్శ పనులను పరిశీలిస్తున్న మండల ప్రత్యేకాధికారి మధురిమ

శాయంపేట : మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో కొనసాగుతున్న అమ్మ ఆదర్శ అభివృద్ధి పనుల్లో వేగం పెంచాలని మండల ప్రత్యేక అధికారి, డీడబ్ల్యూఓ మధురిమ ఆదేశించారు. ఈ మేరకు గురువారం పాఠశాలను పరిశీలించారు. పాఠశాల ప్రాగణంలోని అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించి విద్యార్థులకు ఉపాధ్యాయులు బోధిస్తున్న తీరును గమనించారు. పాఠశాలలో నెలకొన్న సమస్యలను ఉపాధ్యాయులు వివరించారు. పాఠశాల ప్రాగణంలోని పిచ్చిమొక్కలను తొలగించి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని ఆమె సూచించారు. తరగతి గదుల వెనుకవైపు ఉన్న గుంతను పూడ్చివేయాలని పంచాయతీ కార్యదర్శి రత్నాకర్‌ను ఆదేశించారు. విద్యుత్, ఫ్లోరింగ్, హ్యాండ్‌వాష్ నిర్మాణాలను పరిశీలించి సంతృప్తి చెందారు. ఆమె వెంట ఎంపీడీఓ ఫణిచంద్ర, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

పేదలకు ఇళ్ల స్థలాలు కేటాయించాలి



మాట్లాడుతున్న భిక్షపతి

ధర్మసాగర్ : రాష్ట్రంలోని నిరుపేదలకు ప్రభుత్వం ఇళ్ల స్థలాలు కేటాయించి ఇళ్లు నిర్మించి ఇవ్వాలని సీపీఐ జిల్లా కార్యదర్శి కర్రె భిక్షపతి డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడారు. గత బీఆర్‌ఎస్ ప్రభుత్వం ఇళ్ల స్థలాలు లేని పేదలకు, బడుగుబలహీన వర్గాలకు ఇళ్ల స్థలాలతో పాటు ఇళ్లు నిర్మించి ఇస్తామని హామీ ఇచ్చి విస్మరించిందని అన్నారు. రెండు సంవత్సరాల క్రితం పట్టణాలతో పాటు వివిధ మండలాల్లో వేలాది మంది పేదలు గుడిసెలు వేసుకుని భూ పోరాటాలు చేస్తున్నారని తెలిపారు. పలుమార్లు మండల అధికారులతోపాటు జిల్లా కలెక్టర్‌కు, రాష్ట్ర ప్రభుత్వానికి దరఖాస్తులు అందించినా ఫలితం లేదన్నారు. ఇళ్ల స్థలాల కేటాయించాలనే డిమాండ్‌తో ఈనెల 19వ తేదీన అన్ని మండల కేంద్రాలలోని తహసీల్దార్ కార్యాలయాల ఎదుట ధర్నా, 26వ తేదీన జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట వేలాది మంది పేదలతో పెద్దెత్తున ధర్నా నిర్వహించనున్నట్లు హెచ్చరించారు. ఈ సమావేశంలో నాయకులు రామగిరి అంకూస్, మద్దెల ఎల్లేష్, మునిగాల భిక్షపతి, లక్ష్మణ్, మల్లయ్య, రవి, శంకర్‌నాయక్, వెంకటేష్, బాబు, రాజయ్య, రత్నం, దేవదాసు పాల్గొన్నారు.

పెండింగ్ డీఏలు వెంటనే చెల్లించాలి



మాట్లాడుతున్న పెండెం రాజు

ఆత్మకూరు : రాష్ట్రంలో ఉద్యోగ, ఉపాధ్యాయులకు పెండింగ్‌లో ఉన్న ఐదు విడతల డీఏలను వెంటనే చెల్లించాలని టీఎస్‌యూటీఎఫ్ జిల్లా ప్రధానకార్యదర్శి పెండెం రాజు డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని జెడ్పీహెచ్‌ఎస్‌లో గురువారం సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం పీఆర్‌సీని వెంటనే అమలు చేయాలన్నారు. పాఠశాలలకు గ్రాంట్‌లను విడుదల చేయాలని కోరారు. యూనిఫాం, పాఠ్యపుస్తకాలు పూర్తిస్థాయిలో అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీఎస్‌యూటీఎఫ్ కార్యదర్శులు మల్లిక్, చంద్రయ్య, సత్యనారాయణ, సుదర్శన్ పాల్గొన్నారు.

బోనాల పండుగకు ఏర్పాట్లు

నర్సంపేట : పట్టణంలోని 10వ వార్డు పరిధిలోని పెద్దమ్మతల్లి ఆలయంలో నేడు (శుక్రవారం) బోనాల పండుగ నిర్వహించనున్న క్రమంలో ఏర్పాట్లు చేస్తున్నారు. ఆలయ పరిసరాలు అపరిశుభ్రంగా ఉండడంతో సమస్యను అధికారుల దృష్టికి కౌన్సిలర్ నాగిశెట్టి పద్మ ప్రసాద్ గురువారం తీసుకెళ్లారు. అనంతరం ఆలయ పరిసరాల్లో డస్ట్‌తో కూడిన చిప్స్ పోయించి శుభ్రం చేయించారు. కార్యక్రమంలో ముదిరాజ్ కుల పెద్దలు ఎదరబోయిన రామస్వామి, లక్క నరేందర్, కొలువుల నరేశ్, గిరబోయిన సురేశ్, కొలువుల శివ ఎల్లయ్య, మండల మధుసూదన్ పాల్గొన్నారు.

ఆరోగ్య ఉపకేంద్రంలో తనిఖీ

దుగ్గొండి : మండలంలోని వెంకటాపురం గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రాన్ని మండల వైద్యాధికారి కిరణ్‌రాజ్ గురువారం తనిఖీ చేశారు. రికార్డులు తనిఖీ చేశారు. గర్భిణులు, బాలింతలు, చిన్నారులు, బీపీ, షుగర్ బాధితుల వివరాల నమోదును పరిశీలించారు. సిబ్బందికి పలు సూచనలు అందించారు. కార్యక్రమంలో సీహెచ్‌ఓ సలోమీ, హెచ్‌ఈఓ సాంబయ్య, పీహెచ్‌ఎన్ మనోజ, సూపర్‌వైజర్ సంధ్యారాణి, ఏఎన్‌ఎం రజిత, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

మత్తు పదార్థాలు ప్రాణాంతకం



అవగాహన సదస్సులో మాట్లాడుతున్న ఏసీపీ తిరుమల్

ఎల్కతుర్తి : గంజాయి, పొగాకు సంబంధిత మత్తుపదార్థాలు ప్రాణాంతకమని, వాటికి బానిసై విద్యార్థులు తమ బంగారు భవిష్యత్‌ను నాశనం చేసుకోవద్దని కాజీపేట ఏసీపీ తిరుమల్ అన్నారు. భీమదేవరపల్లి మండలం ముల్కనూరులోని మోడల్ స్కూల్ విద్యార్థులకు గంజాయి, మత్తు పదార్థాల నియంత్రణపై అవగాహన కల్పించారు. అనంతరం ఆయన మాట్లాడారు. ఎవరైనా గంజాయి తాగేవారు కనిపిస్తే వెంటనే 100 లేదా 87126 71111 నంబర్లకు కాల్ చేసి సమాచారం అందించాలని సూచించారు. ముఖ్యంగా విద్యార్థులు, యువత పెడదారి పట్టొద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ రవికుమార్, యాంటీ నార్కోటిక్ డ్రగ్ డీఎస్పీ సైదులు, డాక్టర్ ప్రహసిత్, ఇన్‌చార్జ్ సీఐ రాఘవేంద్ర, ముల్కనూరు ఎస్సై సాయిబాబు తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు కలెక్టర్ దృష్టికి..

రాయపర్తి (వర్ధన్నపేట) : మండలంలోని పలు సమస్యలను అంబేడ్కర్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జన్ను నర్సయ్య ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. తొలుత కలెక్టర్ సత్య శారదను కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. పలు సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. కార్యక్రమంలో అంబేడ్కర్ సంఘం జిల్లా అధ్యక్షుడు కంజర్ల మహేశ్, బీసీ సంఘం నాయకుడు మామిళ్ల చెన్నైతో పాటు తదితరులు పాల్గొన్నారు.

నివాళి..

ఖానాపురం : మండలంలోని మనుబోతులగడ్డకు చెందిన తేజావత్ లక్ష్మి (90) అనారోగ్యంతో గురువారం మృతి చెందగా ఆమె మృతదేహానికి బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు ఏనుగుల రాకేశ్‌రెడ్డి, మాజీ ఎంపీపీ వేములపల్లి ప్రకాశ్‌రావు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వల్లెపు సోమయ్య, సొసైటీ డైరెక్టర్ ఆబోతు అశోక్‌యాదవ్, నాయకులు మస్తాన్, పురుషోత్తం, ఐలయ్య, ఈర్య, రవికుమార్, లతీఫ్, శ్రావణ్, రహీమ్ పాషా, రమేశ్ పాల్గొన్నారు.

అన్నారంలో..

పర్వతగిరి : మండలంలోని అన్నారం గ్రామానికి చెందిన ఒగ్గు లక్ష్మి (58) గురువారం మృతి చెందగా ఆమె మృతదేహానికి పీఏసీఎస్ చైర్మన్ ఎం.మనోజ్ గౌడ్ పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జడల కృష్ణ, నాయకులు రాపోలు యాకయ్య, పాషా పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే రైతులకు మేలు



పొలంలో మహిళా రైతులు, కూలీలతో ఝాన్సీరెడ్డి

- నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఝాన్సీరెడ్డి
- నాటు వేసి రైతులతో మాటామంతి

రాయపర్తి : కాంగ్రెస్ హయాంలోనే రైతులకు మేలు జరుగుతుందని ఆ పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జ్ హనుమాండ్ల ఝాన్సీరెడ్డి స్పష్టం చేశారు. మండలం నుంచి సన్నూరుకు వెళ్తున్న క్రమంలో గురువారం ఆమె పక్కనున్న పొలాల్లో నాటు వేస్తున్న రైతులతో ముచ్చటించారు. అనంతరం పొలంలోకి దిగి మహిళా కూలీలతో కలిసి నాటు వేశారు. అనంతరం ఝాన్సీరెడ్డి మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా ప్రజలకు ఇచ్చిన అన్ని హామీలనూ తప్పకుండా అమలు చేస్తుందని చెప్పారు. స్థానిక ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి సైతం నిత్యం ప్రజల్లో ఉంటూ ఎలాంటి సమస్యలు వచ్చినా పరిష్కరిస్తున్నారని తెలిపారు. నియోజకవర్గవ్యాప్తంగా ప్రజాసమస్యలను దశలవారీగా తప్పకుండా పరిష్కరిస్తామని భరోసా ఇచ్చారు. త్వరలోనే రైతు రుణమాఫీ అమలు కానుందని తెలిపారు. కార్యక్రమంలో తొర్రూరు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోతు హామ్యానాయక్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్‌రెడ్డి, నాయకులు పెద్దగాని సోమయ్యగౌడ్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

పరామర్శ

రాయపర్తి : మండలంలోని ఊకల్‌కు చెందిన అనపర్తి రాములు ఇటీవల మృతి చెందగా బాధిత కుటుంబాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకుడు పాల శ్రీనివాస్ గురువారం పరామర్శించారు. అనంతరం బాధిత కుటుంబానికి 50 కేజీల బియ్యం సాయంగా అందజేశారు. కార్యక్రమంలో దివ్యాంగుల సంఘం జిల్లా అధ్యక్షుడు రావుల వెంకట్‌రెడ్డి, నాయకులు మోడికె యాకన్న, సంకినేని శ్రీనివాస్ పాల్గొన్నారు.

చేయూత

రాయపర్తి : మండలంలోని బురహాన్‌పల్లికి చెందిన బాలె కొమురయ్య ఇటీవల మృతి చెందగా ఎస్‌ఆర్‌ఆర్ ఇన్‌ఫ్రా సంస్థల అధినేత పరుపాటి శ్రీనివాస్‌రెడ్డి గురువారం చేయూత అందించారు. బాధిత కుటుంబానికి సురేందర్‌నాయక్, బాలె యాకయ్యలతో 75 కేజీల బియ్యం, 20 కేజీల నూనె డబ్బా పంపించారు.

పాఠశాల పరిసరాల శుభ్రతకు చర్యలు



పాఠశాల పరిసరాలను పరిశీలిస్తున్న బాలకృష్ణ

చెన్నారావుపేట : మండలంలోని ఉప్పరపల్లిలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల పరిసరాల శుభ్రతకు చర్యలు చేపడతామని ప్రత్యేక అధికారి డాక్టర్ బాలకృష్ణ తెలిపారు. పాఠశాల ఆవరణలో విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్తులతో గురువారం ఏర్పాటు చేసిన సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు. పాఠశాలలో భవనాల నిర్మాణం త్వరలోనే పూర్తి చేసేలా ప్రణాళిక సిద్ధం చేశామన్నారు. ఈ క్రమంలో పాఠశాలను తాత్కాలికంగా రెండు నెలలు మూసివేసి సమీపంలోని ఎస్సీ సంక్షేమ హాస్టల్‌లో లేదా రైతువేదికలో ఏర్పాటు చేసే విషయమై చర్చించారు. ఎస్సీ హాస్టల్ గ్రామ చివరలో ఉన్న క్రమంలో, అందులో పాములు, తేళ్లు, విషపురుగులు సంచరించే అవకాశం ఉందంటూ తల్లిదండ్రులు అభ్యంతరం తెలిపారు. అలాగే రైతువేదికలో కనీస సౌకర్యాలు లేవని, చెరువుకు సమీపంలో ఉన్న క్రమంలో పాఠశాలలోనే తరగతులు కొనసాగించాలని అభిప్రాయం వ్యక్తం చేశారు. భవన నిర్మాణాలు తర్వాత చేపట్టవచ్చన్నారు. తల్లిదండ్రుల, గ్రామ పెద్దల నిర్ణయాన్ని తీర్మాన రూపంలో రాసి ఇవ్వాలని ప్రత్యేక అధికారి సూచించారు. అనంతరం తల్లిదండ్రులు, గ్రామ పెద్దలతో కలిసి స్కూల్‌ను ప్రత్యేక అధికారి సందర్శించి మాట్లాడారు. పాఠశాల ఆవరణను పంచాయతీ కార్మికులతో శుభ్రం చేయిస్తామని, ఇతర సమస్యలూ పరిష్కరిస్తామని చెప్పారు. పాఠశాల ఆవరణ బురదమయం కాకుండా మొరం పోయించేలా చర్యలు చేపడతామన్నారు. సమావేశంలో ఎంఈఓ, ఉపాధ్యాయులు, కలామ్స్ ఫౌండేషన్ అధ్యక్షుడు భాషమియా, కార్యదర్శి పరికి మధూకర్, ఉపాధ్యక్షులు పోగుల అశోక్, గొల్లపల్లి స్వామి, ప్రశాంత్, మడ్డి కుమారస్వామి, గర్నెపల్లి రాజు, పులి రవీందర్, తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ స్తంభానికి ట్రాక్టర్ ఢీ

సంగెం : సంగెం బైపాస్ రోడ్డులోని విద్యుత్ స్తంభాన్ని గురువారం తెల్లవారుజామున ఓ ట్రాక్టర్ ఢీకొట్టగా స్థానికంగా విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడడంతోపాటు రిజిస్ట్రేషన్లు, బ్యాంకు సేవలు నిలిచిపోయాయి. ఘటనలో స్తంభం ధ్వంసం అయ్యింది. ఆ స్తంభంపై నుంచి 11 కేవీ లైన్‌తోపాటుగా కింద రెండు ఎల్‌టీ లైన్లు ఉండగా వాటికి నష్టం వాటిల్లకపోవడంతో స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు.

వాల్‌పోస్టర్ల ఆవిష్కరణ

నర్సంపేట : వరంగల్‌లోని రోటరీ కమ్యూనిటీ హాల్లో ఈనెల 14న నిర్వహించనున్న న్యూడెమోక్రసీ మాజీ నేత రాధక్క సంస్మరణ సభ వాల్‌పోస్టర్లను పట్టణంలోని ఆ పార్టీ కార్యాలయంలో నాయకులు గురువారం ఆవిష్కరించారు. అనంతరం ఆ పార్టీ డివిజన్ కార్యదర్శి ఎలకంటి రాజేందర్ మాట్లాడారు. రాధక్క సంస్మరణ సభను విజయవంతం చేయాలని కోరారు.

ఓయూ విద్యార్థులపై లాఠీచార్జ్ సిగ్గుచేటు



సమావేశంలో మాట్లాడుతున్న శివ, నాయకులు

శాయంపేట : ఉస్మానియా యూనివర్సిటీలో విద్యార్థులు, జర్నలిస్టులపై పోలీస్‌లు లాఠీచార్జ్ చేయడం సిగ్గుచేటని బీఆర్‌ఎస్వీ రాష్ట్ర నాయకుడు కొమ్ముల శివ అన్నారు. మండల కేంద్రంలో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఓయూ విద్యార్థులపై, జర్నలిస్టులపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. పోలీసులు విద్యార్థులను అసభ్య పదజాలంతో దుర్భషలాడుతూ దాడి చేశారని మడ్డిపడ్డారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపాలన కాకుండా రౌడీల పాలన చేస్తుందన్నారు. ఇలాంటి సంఘటనలు పునరావృతమైతే రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. పోలీస్‌లు దూకుడుతనం తగ్గించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మైలారం మాజీ సర్పంచ్ అరికిల్ల ప్రసాద్, నాయకులు అరికిళ్ల దేవయ్య, బేరుగు తరుణ్‌గోపి, అరికిల్ల వెంకట్, సాయి తదితరులు పాల్గొన్నారు.

రక్తదానం ప్రాణదానంతో సమానం



కమలాపూర్ : రక్తదానం చేస్తున్న బీజేపీ కార్యకర్తలు

కమలాపూర్ : ఆపదలో ఉన్నవారికి రక్తదానం చేయడం ప్రాణదానం చేయడంతో సమానమని బీజేపీ రాష్ట్ర నాయకుడు, హుజూరాబాద్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ డాక్టర్ పెసరు విజయ్‌చందర్‌రెడ్డి అన్నారు. కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్‌కుమార్ జన్మదిన వేడుకలను బీజేపీ మండల శాఖ ఆధ్వర్యంలో గురువారం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక బస్టాండ్ వద్ద కేక్ కట్‌చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అంతకుముందు స్థానిక ప్రభుత్వ ఆస్పత్రిలో మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. 34 మంది రక్తదాతల నుంచి రెడ్‌క్రాస్ సొసైటీ నిర్వాహకులు రక్తం సేకరించారు. బీజేపీ మండల అధ్యక్షుడు అశోక్‌రెడ్డి, ప్రధానకార్యదర్శి ప్రవీణ్, నాయకులు శోభన్‌బాబు, కోటేశ్వర్, అరవింద్, అద్భుతరావు, రమేశ్, ఓదెలు, నర్సింహచారి పాల్గొన్నారు.

ఎల్కతుర్తిలో..

ఎల్కతుర్తి : కరీంనగర్ ఎంపీ, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ జన్మదిన వేడుకలను గురువారం భీమదేవరపల్లి మండలం ముల్కనూరు, ఎల్కతుర్తి మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. బీజేపీ మండల అధ్యక్షుడు కుడితాటి చిరంజీవి, పైడిపెల్లి పృథ్వీరాజ్ ఆధ్వర్యంలో నాయకులు కేక్ కట్‌చేసి స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు. నాయకులు సత్యనారాయణరావు, అశోక్, కిష్టయ్య, మధుసుధన్, వెంకటేష్, శ్రీవర్ధన్, మాజీ సర్పంచ్‌లు, సారయ్య, కిషన్, శ్రీనివాస్, కవిత, వేణు, సాయి, రాణా, సదానందం, రంజిత్, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

భూ తగాదాలతో వరినారు ధ్వంసం



పారతో తవ్వేసిన నారుమడి చూపిస్తున్న రైతు ఐలయ్య

వేలేరు : భూ తగాదాల నేపథ్యంలో వరినారు ధ్వంసం చేసిన ఘటన మండలంలోని గుండ్లసాగర్ గ్రామంలో గురువారం చోటు చేసుకుంది. బాధితుడు వంగ ఐలయ్య తెలిపిన వివరాల ప్రకారం.. తనకున్న వ్యవసాయ పొలంలో కొన్నిరోజుల క్రితం వరినారు పోశారు. గ్రామానికి చెందిన కొంతమంది వ్యక్తులతో తమకు వ్యవసాయ బావి, భూమి విషయంలో గొడవలు జరుగుతున్నాయని, పలుమార్లు పెద్దమనుషుల సమక్షంలో పంచాయతీ జరిగినా వారి తీరు మారడం లేదని వాపోయాడు. రోజు మాదిరిగానే బుధవారం వరినారుకు నీళ్లు పట్టించి సాయంత్రం ఇంటికి వెళ్లామని, గురువారం ఉదయం బావివద్దకు వెళ్లి చూడగా నారును పారతో మొత్తం తవ్వేశారని ఆవేదన వ్యక్తం చేశాడు. వరినారును ధ్వసం చేసిన వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని, పోలీస్‌లు స్పందించి న్యాయం తనకు చేయాలని బాధిత రైతు ఐలయ్య వేడుకుంటున్నారు.

విద్యార్థికి అభినందన



ఆత్మకూరు : మండల కేంద్రంలోని సెయింట్ థెరిస్సా స్కూల్ విద్యార్థి సిరిపురం అక్షయ్‌కుమార్ రాష్ట్రస్థాయి షటిల్ బ్యాడ్మింటన్ పోటీలకు ఎంపిక అవగా గురువారం సన్మానించారు. ప్రిన్సిపాల్ సిస్టర్ జాయ్, వైస్ ప్రిన్సిపాల్ సిస్టర్ రోస్‌మీ, కరస్పాండెంట్ సిస్టర్ లిస్‌మోరి పాల్గొన్నారు.